ప్రజాశక్తి
శుక్రవారం 22 ఆగస్టు, 2025
శ్రీకాకుళం

ఆన్‌లైన్‌లో డిగ్రీ ప్రవేశాలు

శ్రీకాకుళం సిటీ: 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు రాష్ట్ర యూనిట్‌గా ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు వెబ్ కౌన్సెలింగ్‌లో పాల్గొని కోర్సులు ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం, బిఎస్‌సి వంటి మేజర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సౌకర్యాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఒసి అభ్యర్థులు రూ.400, బిసి అభ్యర్థులు రూ.300, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు రూ.200 నెట్ బ్యాంకింగ్ ద్వారా దరఖాస్తు https://oamdc.ucanapply.comలో చెల్లించవచ్చని తెలిపారు. ఈనెల 26 వరకు నమోదు చేసుకోవచ్చని, వెబ్ ఎంపికలు 24 నుంచి 28వ తేదీ వరకు ఉంటాయని తెలిపారు. 31న సీట్ల కేటాయింపు జరుగుతుందని, సెప్టెంబర్ ఒకటి నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

అంగన్వాడీల ఆందోళన

సమస్యల పరిష్కారం కోరుతూ నిరసనలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని తదితర డిమాండ్లతో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన అంగన్వాడీలు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల వద్ద గురువారం ధర్నా చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సిఐటియు టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, మినీ అంగన్వాడీలకు జిఒ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, రాష్ట్రంలో 2019 నుండి పెంచలేదని చెప్పారు. ఈ కాలంలో పనిభారం పెరిగిందన్నారు. 42 రోజుల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా గతేడాది జులైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారని, అయినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు డిఎ గానీ పిఆర్‌సి గానీ అమలు చేయడం లేదన్నారు. ఎఫ్ఆర్ఎస్ ఇన్, అవుట్ రద్దు చేయాలని, ఆన్‌లైన్ వర్క్‌కు ఒక యాప్ మాత్రమే ఉండాలని డిమాండ్ చేశారు. సెంటరు నిర్వహణకు నాణ్యమైన 5జి ట్యాబ్‌లు ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి మాతృ వందనం పథకాన్ని కొత్తగా అంగన్వాడీలు అప్పగించరాదని కోరారు. పెరిగిన ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. గ్రాట్యుటీ జిఒలో మార్పులు చేయాలని, హెల్పర్ల ఉద్యోగోన్నతులకు విధివిధానాలు రూపొందించాలని కోరారు. పట్టణాల్లో అద్దెలు పెరిగాయని, సెంటర్ అద్దెలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ ఎస్.గణపతికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు టి.రాజేశ్వరి, సెక్టార్ లీడర్లు కె.జ్యోతి, జి.రాజేశ్వరి, డి.ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం సిడిపిఒ అందుబాటులో లేకపోవడంతో డిఇఒ అమర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పంచాది లతాదేవి, భూలక్ష్మి, మాధవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

పొందూరు : సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.జ్యోతి, జి.భారతి, పి.సుమలత, కె.చిన్నమ్మడు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి రమణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.సుజాత, బి.అప్పమ్మ, పి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగరత్నంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు హైమావతి, ద్రాక్షాయని, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద అంగన్వాడీలు చేపట్టిన ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎస్.ధనలక్ష్మి, జలజాక్షి, అమ్మాయమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పలాస : కాశీబుగ్గ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు గురువారం ధర్నా చేపట్టారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు. కౌలు రైతు సంఘం నాయకులు బమ్మిడి ఆనందరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.గణపతి, ఎన్.మోహనరావు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు ఎం.మంజులా కుమారి, కార్యదర్శి బి.సునీత, బి.చామంతి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద టెక్కలి, నందిగాం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణమ్మ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా చేపట్టి నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు డి.సరోజని, పి.భాగ్యలక్ష్మి, డి.సులోచన, ఎన్.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ అప్పలస్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు హైమావతి, సరోజిని, తులసి, మోహిని, ఉష తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

పొందూరు : వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

వినాయక మండపాలకు సింగిల్ విండో

● అనుమతులకు రుసుము అవసరం లేదు ● ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 27న వినాయక చవితి నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసేందుకు పోలీస్ శాఖ సింగిల్ విండో విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. https://ganeshutsav.net వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అనుమతులకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. దరఖాస్తు సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒకు వెళ్తుందని తెలిపారు. ఎస్‌హెచ్‌ఒ ఆధ్వర్యాన మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్‌శాఖ సిబ్బంది బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు. మండపాల ఏర్పాటు నియమాలకు అనుగుణంగా ఉంటే మంజూరు చేస్తారని తెలిపారు. https://ganeshutsav.net/applicationStatusలో దరఖాస్తుదారుని ఫోన్ నంబరును నమోదు చేస్తే నిరభ్యంతర పత్రం, నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ డౌన్‌లోడ్ అవుతుందని వివరించారు. వీటిని ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఉత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు నిర్వాహకులు కింది నియమాలను పాటించాలని సూచించారు.

- ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
- కమిటీ సభ్యులు ఆధార్, చిరునామా, ఫోన్ నంబర్లు, విగ్రహం ఎత్తు, బరువు, పూజ దినముల వివరాలు, నిమజ్జనం సమయాలు, రూట్‌మ్యాప్ వివరాలు తెలపాలి.
- మండపాల వద్ద నిర్వాహకులు సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.
- నిమజ్జనం నిర్దేశించిన సమయంలో ఊరేగింపు ప్రారంభించి, రాత్రి పది గంటల్లోపు ముగించాలి. నిమజ్జన ప్రదేశాల్లో చిన్న పిల్లలు ఉండరాదు.
- వినాయక చవితి మండపాల వద్ద ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగించరాదు. సాధారణ స్పీకర్లను ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించాలి.
- ఉత్సవ మండపాల వద్ద విగ్రహాలకు భద్రతగా కమిటీ సభ్యులు రాత్రులు మండపాల వద్దనే కాపలాగా ఉండాలి. కాపలాగా ఉన్న సభ్యులు మద్యం సేవించరాదు.
- వినాయక నిమజ్జనం చేసే సమయం, రూట్ మ్యాప్‌ను ముందుగా పోలీసులకు తెలియజేయాలి.
- వినాయక నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు, రికార్డులు, డ్రైవరు లైసెన్సు తీసుకోవాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు. డ్రైవరు వద్ద అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలి.
- మండపాల వద్ద ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాలను ఒక పక్కగా పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలి.
- దీపారాధన సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించకుండా నిర్వాహకులు ముందుజాగ్రత్తలు తీసుకోవాలి.
- మండపాల వద్ద గానీ ఊరేగింపుల్లో గానీ బాణసంచాను ఉపయోగించరాదు.
- నిమజ్జనం సమయంలో అశ్లీల డాన్సులు గానీ డిజె శబ్దాలు ఎక్కువగా ఉండకూడదు.
- రాజకీయ, మతపరమైన ఇతర వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదు.
- బలవంతపు చందాలు, వసూళ్లు, దర్శనాల టిక్కెట్లు పెట్టరాదు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే డయల్ 100కి గానీ 6309990933 నంబరుకు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని అందించాలి.
- ప్రతి మండపానికి సంబంధిత పోలీస్‌స్టేషన్ నుంచి ఒక పోలీస్ కో-ఆర్డినేటర్‌ను నియమించడం జరుగును.
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఉపయోగించరాదు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించాలి.
- హుండీ, విలువైన వస్తువులు రాత్రిపూట మండపంలో ఉంచరాదు. సురక్షితంగా భద్రపరుచుకోవాలి.
- మండపాలు ఉండే ప్రదేశం వద్ద ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదు. విగ్రహాల వద్ద వాహనాలు పార్కింగ్ చేయరాదు.
- విగ్రహం వద్ద పాయింట్ బుక్, రిజిస్టర్ ఉండాలి. మండపం వద్ద కాపలాగా ఉంటున్న కమిటీ సభ్యుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలి.
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకల నిర్వహణకు నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలి.

25న ఎస్ఎఫ్ఐ చలో కలెక్టరేట్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 25వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పి.పవిత్ర తెలిపారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో చలో కలెక్టరేట్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.3,600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు నెలకు రూ.మూడు వేల వరకు పెంచాలని, హాస్టల్స్‌కి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిఒ నంబరు 77ను రద్దు చేసి పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని, యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అర్హులైన వారికి తల్లికి వందనం ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.జైరామ్, ఎం.శివ, డి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణదాస్

వ్యవసాయ యంత్రాల కాంట్రాక్టుల్లో అక్రమాలు

- అవినీతిపై సమగ్ర విచారణ చేయాలి
- వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

వ్యవసాయ శాఖలో యంత్ర పరికరాల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ డిమాండ్ చేశారు. నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రోస్ జిఎం రాజమోహన్ ప్రభుత్వానికి రాసిన లేఖతో ఈ వ్యవహారం బయటపడిందన్నారు. రైతులకు అందాల్సిన యంత్ర పరికరాల పథకంలోనూ కాంట్రాక్టుల ముసుగులో అవినీతికి వాడుకోవడం బాధాకరమన్నారు. వీటిపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని మంత్రి పదవిని నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎరువులు దొరకడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నా, ప్రభుత్వంలో స్పందన లేదని విమర్శించారు. ఉన్న కొద్దిపాటి ఎరువులు టిడిపి నాయకుల ఇళ్లల్లో పెట్టుకుంటున్నారని ఆరోపించారు. వైసిపి పాలనలో రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు, పురుగుల మందులు అందజేయడం, మద్దతు ధరకు పంటల కొనుగోలు జరిగేదని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవసాయం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వైసిపి పేరాడ తిలక్, చింతాడ రవికుమార్, కిల్లి సత్యనారాయణ, దుంపల లక్ష్మణరావు, ఎ.సూరిబాబు, మెంటాడ వెంకట స్వరూప్, ఎన్ని ధనుంజయ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాష్ట్ర విద్యుత్ సంస్థల తరఫున నగరంలోని ఇపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ పురుషుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఇపిడిసిఎల్ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ గురువారం ప్రారంభించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 24 జట్లు పాల్గొన్నాయి. అనంతరం జిల్లాలో చేపడుతున్న ఇపిడిసిఎల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇపిడిసిఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి.వి సూర్యప్రకాష్, ఎస్ఇ ఎన్.కృష్ణమూర్తి, ఇఇ పి.యోగేశ్వరరావుపాల్గొన్నారు.

గిరిజన భూములు ఆక్రమణ

అడ్డుకున్న ఆదివాసీలు

ప్రజాశక్తి - మందస, పలాస

మందస మండలం కొండాలోగాం పంచాయతీ చాపరాయి కాలనీ పరిధిలోని గిరిజనుల భూములపై గిరిజనేతరుడైన హోటల్ యజమాని సుధా యాదవ్ అతని అనుచరులు గిరిజన భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా, గిరిజనులు అడ్డుకున్నారు. సర్వే నంబరు 102-7 ప్రభుత్వ భూమి (బిడిఆర్)లో సవర మాధవరావు, 103-1, 6, 93-5 సర్వే నంబరు గల జిరాయతీ భూముల రైతులు ఎస్.జయరాజు, ఎస్.కూర్మారావు పట్టాదారు పాసుబుక్‌లు కలిగి ఉన్నారు. దశాబ్దాలుగా వారి అనుభవంలో భూమి ఉన్నా సుధా యాదవ్ ఎస్ఐ కృష్ణప్రసాద్, రెవెన్యూ అధికారులతో వచ్చి సర్వే నంబరు 102-7 భూమిలో జెసిబి, ట్రాక్టర్లతో వచ్చి పోల్స్ పాతడానికి ప్రయత్నించగా గిరిజన శక్తి సంక్షేమ సంఘం (ఎస్‌టిఎఫ్) అధ్యక్షులు ఎస్.నరసింహులు, కార్యదర్శి ఎస్.హరికృష్ణ, ఉపాధ్యక్షులు ఎస్.బాలకృష్ణ తదితరులు అడ్డుకున్నారు. దీంతో వారు వెనుదిరిగారు.

గత ప్రభుత్వ హయాంలో రీ సర్వేలో అనేక అవకతవకలు జరిగాయని, కొత్త పాస్ పుస్తకాలు కాకుండా పాత పాస్ పుస్తకాలు పరిగణనలోకి తీసుకొని రెవెన్యూ అధికారులు సర్వే చేసి గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్ఆర్ ప్రకారం సర్వే చేసి న్యాయం చేస్తామని రెవెన్యూ అధికారులు హామీనిచ్చారు.

అడ్డుకుంటున్న ఆదివాసీలు

చేతికందొస్తాడనుకుంటే...

ఒంగోలులో ట్రిపుల్ ఐటిలో ఫరీదుపేట విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లాలోని ఎచ్చెర్ల మండలం ఫరీదుపేటకు చెందిన గురుగుబెల్లి నరసింహనాయుడు (17) ఇడుపులపాయ రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విద్యాలయం (ట్రిపుల్ ఐటి)లో ఆత్మహత్యకు పాల్పడినట్లు అక్కడ అధికారులు చెబుతున్నారు. సంఘటన తెలియగానే తల్లి రాజులమ్మ, బంధువులు ఇడుపులపాయకు పయనమయ్యారు. ప్రస్తుతం ప్రీ యూనివర్సిటీ కోర్సు (పియుసి) రెండో సంవత్సరం ఇడుపులపాయలో చదువుతున్నాడు. ఒంగోలు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో షీటు రావడంతో చదువుతున్నాడు. కేశవరావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతిలో 566 మార్కులు వచ్చాయి. దీంతో నరసింహనాయుడుకు ట్రిపుల్ ఐటిలో సీటు వచ్చింది. తండ్రి అప్పలనాయుడు ఏడేళ్ల క్రితం మృతి చెందారు. దీంతో ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ తల్లి రాజులమ్మ పిల్లలను చదివిస్తూ వస్తుంది. కుమారుడికి ట్రిపుల్ ఐటిలో సీటు రావటంతో ఎంతో సంతోషించింది. బాధ్యత గా చదువుతూ కుటుంబాన్ని పోషిస్తాడనుకున్న కుమారుడు మరణాన్ని తల్లి తట్టుకోలేకపోతుంది. కుమార్తె శ్రావ్య కుప్పిలి మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. రాత్రి, పగలు శ్రమించి పిల్లలను చదివిస్తున్న తల్లికి కుమారుడి మరణ వార్త షాక్ గురి చేసింది. అక్కడి నుంచి ఫోన్‌లో కుమారిడి మరణ వార్త విని ఇక్కసారిగా పిడుగు పడినట్లు అయ్యింది. భర్త మృతి చెందినా కుటుంబంపై ప్రభావం లేకుండా ముందుకు సాగుతుం ది. దీంతో ఫరీదుపేటలో విషాదం అలముకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

నరసింహనాయుడు (ఫైల్)

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. కోటబొమ్మాళి మండలం జాతీయ రహదారి తర్లిపేట కూడలి సమీపంలో గురువారం మధ్యాహ్నం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇదే మండలం దుప్పిలపాడుకు చెందిన సబ్బి అప్పన్న (38), పాకివలసకు చెందిన పిట్ట గంగయ్య (30)లు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు అప్పన్న అత్తవారు పాకివలస. ఆ గ్రామానికి చెందిన గంగయ్యతో కలిసి తర్లిపేట కూడలి సమీపంలో ఉన్న రాజా డాభాకు భోజనం కోసం వెళ్లారు. భోజనం అనంతరం తిరిగి వస్తుండగా ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కన ఉన్న డివైండర్‌కు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడి అక్కడకక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్ఐ వి.సత్యనారాయణ తెలిపారు. మృతుడు అప్పన్నకు భార్య లావణ్య, పిల్లలు ప్రియంక, హారిక, మణికంఠలు ఉన్నారు. గంగయ్యకు భార్య వాణిశ్రీ, కుమార్తె నిఖిల్, కుమారుడు దిక్షిత్‌లు ఉన్నారు. ఇరు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో దుప్పిలపాడు, పాకివలస గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. మృతులిద్దరూ వలస కూలీలు. ఇటీవల స్వగ్రామానికి వచ్చారు.

పలాస : మండలంలోని టెక్కలిపట్నం గ్రామ సమీపంలో బుధవారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో కాశీబుగ్గకు చెందిన శాసనపురి వెంకటరావు (55) మృతి చెందారు. శాసనపురి వెంకటరావు మెళియాపుట్టి మండలం గొప్పిలిలో హార్డ్‌వేర్ దుకాణం ఉంది. శ్రీకాకుళం నుంచి గొప్పిలి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా టెక్కలిపట్నం సమీపంలో అడ్డంగా కుక్క రావడంతో అదుపు తప్పి ద్విచక్ర వాహనంపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడి మృతి చెందారు. మృతుడికి భార్య సుగుణ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోటబొమ్మాళి : అప్పన్న, గంగయ్య మృతదేహాలు

పలాస : వెంకటరావు (ఫైల్)

25న పలాసలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన పలాస-కాశీబుగ్గలోని శ్రీసాయి శిరీష డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 25వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో కాన్సెంట్రిక్స్, ప్రీమియర్ ఎనర్జీస్, విస్ట్రోన్, డిక్సన్, తోషిబా, నవత ట్రాన్స్‌పోర్టు, ముత్తూట్ గ్రూప్‌తో పాటు సుమారు 16 ప్రైవేట్ కంపెనీలు 750 పైబడి ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ చదివిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య నిరుద్యోగ యువత అర్హులని స్పష్టం చేశారు. ఎంపికైన వారికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, హైదరాబాద్, శ్రీసిటీలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని రిఫరెన్స్ నంబరు, రెజ్యూమ్, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో ఆరోజు ఉదయం తొమ్మిది గంటలకు రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9908590730, 6301045132 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL DIST CIVIL JUDGE AT SRIKAKULAM
E.P. 366/2024 IN A.R.C. No. 1341/2022

Between:
M/S Five Star Business Finance Limited, Represented by Legal Manager G.S. Robert, rept by its Claimant M. Jayendra Patnaik.
.....Award Holder
And: **Goru Chandramma & another**
.....Judgment Debtors

NOTICE

To,
1) Goru Chandramma, W/o Viswanadham, Aged 52 years, Sosyti Street, Mandarada Village, Santhakaviti Mandal Srikakulam Dist-532123.

Please take notice that the petitioner/D.Hr filed above EP against the 1st Jdr U/O 21 R 54 CPC, and the above matter is stands posted to **29-08-2025** for your appearance, and you are to appear on aforesaid date before the Honourable 1st Additional District Judge, Srikakulam **at about 10.30 a.m** in person or through pleader, otherwise the above matter will decide against you. Hence this Notice.

SAKALABHAKTULA SAIKISHORE
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9493659846

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న విసి రజని

విద్యార్థులకు అందుబాటులో ల్యాబ్‌లు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం అత్యధిక ప్రయోగశాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఛాన్సలర్ కె.ఆర్ రజని విద్యార్థులకు సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో కొత్తగా రూ.25 లక్షలతో ప్రయోగశాలను యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం జరిగిందని, పవర్ ఎలక్ట్రానిక్స్ కంట్రోల్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ మేజర్ మెంట్స్, నెట్వర్కింగ్ వంటి అంశాల్లో అధ్యయనానికి ఈ ప్రయోగశాల ఉపయోగపడుతుందని అన్నారు. యూనివర్సిటీలో అత్యధిక పరిశోధన సేవలను లైబ్రరీ, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ప్రొఫెసర్. బి.అడ్డయ్య, రిజిస్టర్ ప్రొఫెసర్ పి.సుజాత, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రాజశేఖరరావు, వివిధ విభాగాల అధ్యాపకులు, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

సర్వే వివరాలను సేకరిస్తున్న డిఎల్‌పిఒ గోపీబాల

త్వరితగతిన స్వామిత్వ సర్వే

ప్రజాశక్తి- పొందూరు

అక్టోబర్ 30లోగా స్వామిత్వ సర్వేను పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని డిఎల్‌పిఒ గోపీబాల ఆదేశించారు. మండలం మలకాంలో చేపడుతున్న స్వమిత్వ సర్వేను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో రిజిస్ట్రేషన్ కాని గృహాలను సులభతరంగా హక్కుదారులకు రిజిస్ట్రేషన్ చేయవచ్చునన్నారు. ఫేజ్-2కి సంబందించి జిల్లాలో 500 రెవెన్యూ గ్రామాల్లో ఈ సర్వేను చేపడుతున్నామని, శ్రీకాకుళం డివిజన్ పరిధిలో 221 రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరుపుతున్నామని తెలిపారు. గ్రామాల్లో శాశ్వత గృహహక్కును పొందడంతో పాటు ఆ ఇళ్లపై రుణాలు పొందడానికి, విక్రయించడానికి సులభం అవుతుందన్నారు. ఈయనతో పాటు డిప్యూటీ ఎంపిడిఒ పి.సింహాచలం, కార్యదర్శి సురేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండల కేంద్రమైన సరుబుజ్జిలి జంక్షన్‌లో ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో గురువారం ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.12 కోట్ల నిధులతో నాలుగు రోడ్ల అభివృద్ధి పనులకు రోడ్లు భవనాల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టినప్పటికీ స్థానికులు అభ్యంతరం తెలపడంతో వివాదం ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి వెళ్లడంతో రోడ్లు, భవనాలు, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇరువైపులా 35 అడుగుల చొప్పున 70 అడుగులు తొలగించి నాలుగు రోడ్ల రహదారి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో స్థానికులు అందరూ ఎమ్మెల్యే నిర్ణయాన్ని అంగీకరించారు. దీంతో ఆర్‌అండ్‌బి జెఇ ఆంజనేయ నాయక్ పర్యవేక్షణలో రోడ్ల విస్తరణ పనులకు ఆక్రమణ తొలగింపు పనులు ప్రారంభించారు.

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

నానో ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి- సోంపేట

రసాయన ఎరువుల వృథా ఖర్చు తగ్గించడానికి వినియోగించిన పోషకాలు శతశాతం సద్వినియోగానికి ద్రవరూప నానో ఎరువులు ఎంతగానో దోహదపడతాయని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు టి.భవానీ శంకర్ తెలిపారు. వరి పైరుకు మొదటి దఫా వినియోగించాల్సిన భాస్వరం, నత్రజని సిఫార్సు మేరకు అధిక పరిమాణంలో ఉండే బస్తాల రూపంలో ఉండే ఎరువు కంటే ద్రవరూపంలో ఉండే ఎరువు పిచికారీ వలన వథా తగ్గి సిఫారసు మేరకు పోషకాలు తప్పకుండా అందుతాయని అన్నారు. రైతులు ఈ కొత్త తరం ఎరువులను ఆదరించాలని కోరారు. రైతుల శ్రేయస్ కోసం డ్రోన్ ద్వారా ద్రవరూప ఏరువులు పిచికారీ సదుపాయాన్ని కనీస ధరలకు రైతులకు అందిస్తున్నారని తెలిపారు. అనంతపురంలో గురుమూర్తి అనే అభ్యుదయ రైతు తన పొలంలో గురువారం ఈ విధానాన్ని అనుసరించి పలు రైతులకు ప్రదర్శన అవకాశం కల్పించారు. కార్యక్రమంలో కోరమాండల్ కంపెనీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎఒ బి.నరసింహమూర్తి, కోరమాండల్ కంపెనీ ప్రతినిధి గిరి, వ్యవసాయ సహాయకులు మాధురి తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రిమ్స్ అధికారులు వెంటనే స్పందించి సెక్యూరిటీ సిబ్బందికి రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు డిమాండ్ చేశారు. రిమ్స్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం రిమ్స్ ఆస్పత్రి సెక్యూరిటీ కార్మికుల రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, ఆకలితో అలమటిస్తున్న కార్మికుల సమస్యపై అధికారులు స్పందించాలని, కార్తికేయ సెక్యూరిటీ కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రిమ్స్ ఆస్పత్రి వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో 15 ఏళ్లుగా సెక్యూరిటీ గార్డులుగా సేవలందిస్తున్న వారికి 2025 జూన్, జూలై వేతనాలు నేటికి చెల్లించలేదని, కార్తికేయ సెక్యూరిటి ఏజెన్సీ కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కరించాల్సిన రిమ్స్ అధి కారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. పాత కాంట్రాక్టర్ ఏప్రిల్, మే ఏరియర్స్ చెల్లించాల్సి ఉందన్నారు. కొత్త కాంట్రాక్టర్ బాధ్యతలు తీసుకుని రెండు నెలలు పూర్తయినా ఇప్పటికీ కార్మికుల సమస్యలపై యూనియన్‌తో చర్చించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల చేయాల్సి ఉందన్నారు. జూన్, జూలై జీతాలు చెల్లించక పోవడంతో కార్మిక కుటుంబాలు ఆకలి మంటలతో అలమటిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ సిబ్బందితో పని చేయించుకోవడానికి బాధ్యత తీసుకుంటున్న రిమ్స్ అధికారులు కార్మికుల వేతనాలకు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.రవి, సంతోషి, కృష్ణవేణి, సూర్యనారాయణ, టి.రామారావు, బి. శ్రీను, జె. వెంకట రమణ, ఎస్.మురళి, హెచ్.లక్ష్మణరావు, ఎస్. రాజేంద్ర, జి.అప్పన్న, ఎం.శ్రీను, హైమారావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సెక్యూరిటీ కార్మికులు

25న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఈ నెల 25న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వికలాంగుల జిల్లా అధ్యక్షుడు అవుల వేణుగోపాలరావు ఒక ప్రకటన తెలిపారు. ఈ నెలలో సచివాలయం నుంచి వికలాంగులకు నోటీసులు ఇచ్చారని అన్నారు. రీ వెరిఫికేషన్‌లో 40 శాతం కంటే తక్కువ ఉన్న వారికి వికలాంగుల పింఛను నిలుపుదల చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. అందుకని నిలుపుదల చేయకుండా పింఛను కొనసాగించాలని కోరుతూ ధర్నా చేస్తున్నామని తెలిపారు. నోటీసులు అందుకున్న వికలాంగులకు జిరాక్స్‌లతో ఉదయం 9 గంటల కలెక్టరేట్‌కు చేరుకోవాలని కోరారు.

దూరవిద్య ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యాన 2025-26విద్యా సంవత్సరానికి సంబంధించిన ఓపెన్ ఇంటర్మీడియట్ కోర్సు ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ జి.తిరుపతిరావు తెలిపారు. ఈ మేరకు గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపిసి, బైసిపి, ఎంబైపిసి, ఎంఇసి, హెచ్ఇసి, సిఇసి వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. వివిధ కారణాల వల్ల చదువు కొనసాగించలేని వారికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠంవారు 2025 సెప్టెంబరు 15 వరకు రూ.200 అపరాధ రుసుంతో అవకాశం కల్పించామన్నారు.

30న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

ఇచ్ఛాపురం : మండలంలోని ఈదుపురంలోని బేతాళ యువజన సంఘం 24వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 30న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్విజ్ పోటీలకు 8, 9, 10 తరగతుల విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. పాల్గొనే జట్లు తమ ఎంట్రీలను ఈ నెల 25 నాటికి పంపించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9000045663, 9398533123 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల ప్రతిభని ప్రోత్సహించేందుకే జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

నూతన విద్యా విధానంపై అవగాహన

టెక్కలి రూరల్ : టెక్కలి ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా బోధకులకు బేసిక్ సైన్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ జి.వసంతి నేతృత్వంలో నూతన జాతీయ విద్యా విధానం గురువారం అవగాహన కల్పించారు. ముఖ్య అతిథి డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల విద్య, కొత్త నిర్మాణాన్ని సరళంగా, బహుళ విభాగాలుగా మార్చడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీశ్రీనివాసరావు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బిఎస్అండ్‌హెచ్ విభాగం హెడ్‌లు డాక్టర్ ఎం.రమణయ్య, డాక్టర్ ఎం.వి.రత్నమణి పాల్గొన్నారు.

కేసుల రాజీకి కృషి చేయాలి

టెక్కలి : జాతీయ లోక్ అదాలత్ నిర్వహణలో భాగంగా అధిక శాతంలో కేసుల రాజీకి కృషి చేయాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల కోరారు. స్థానిక కోర్టు ఆవరణలో గురువారం న్యాయవాదులతో, పోలీసులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరగా కేసులు రాజీకీ కక్ష దారులతో మాట్లాడి కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ ప్రచారంపై చట్టపరంగా పోరాటం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

తనపై వైసిపి చేస్తున్న ఫేక్ ప్రచారంపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం చేస్తానని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను ఎమ్మెల్యే అయ్యాక తన విజయం కోసం శ్రమించిన మహిళలను పలు ఆలయాలకు తీసుకువెళ్లానన్నారు. ఆ ఫొటోలను తప్పుగా ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కెజిబివి ప్రిన్సిపాల్ సౌమ్య చేసిన ఆరోపణలు ఫేక్ అని తేలడంతో వైసిపి నాయకుడు చింతాడ రవికుమార్ ఆయన తట్టుకోలేకపోతున్నారని చెప్పారు. తాను విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నానని, చంద్రబాబు పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన కార్యకర్తగా మహిళలను ఎలా గౌరవించాలో, వారితో ఎలా ప్రవర్తించాలో తెలుసునన్నారు. వైసిపి నాయకుల వక్రబుద్ధి, వక్ర ఆలోచనలు మానుకోకపోతే ప్రజలు తిరగబడతారని చెప్పారు. వంజంగిపేట సర్పంచ్ పైడి లక్ష్మితో పాటు పలువురు మహిళా నాయకులు మాట్లాడుతూ చింతాడ రవికుమార్‌పై పరువు నష్టందావా వేస్తామన్నారు.

అచ్చెన్నాయుడు అవినీతిపై నిగ్గు తేల్చాలి

మాజీ స్పీకర్ సీతారాం

మాట్లాడుతున్న సీతారాం

ఆమదాలవలస: రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పరికరాల కొనుగోలులో అవినీతి దందాకు పాల్పడడం, కూటమి ప్రభుత్వ పాలన అవినీతి మయంగా మారిందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు. గురువారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను వ్యక్తిగత లాభం కోసం అవినీతిమయంగా మార్చడం సరికాదన్నారు. పరికరాల కొను గోళ్లలో కమీషన్ల కోసం అధికారులపై ఒత్తిడి తీసుకురావడం వారిని వేధించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మాయని మచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగ్రోస్ జిఎం రాజమోహన్‌పై ఒత్తిడి తీసుకువచ్చి ఆయనను వేధించడంతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోవడం మంత్రి అవినీతికి నిదర్శనమన్నారు. ఈ అవినీతిపై మంత్రి ఒఎస్‌డిపైన నిఘా సంస్థలు విచారించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ యంత్రాల కొనుగోళ్లలో అంచనాల రేట్లు పెంచాలని, ఆగ్రోస్ జిఎంపై ఒత్తిడి తీసుకు వచ్చిన విషయాన్ని స్వయంగా ఉన్నతాధికారి ప్రభుత్వానికి లేఖ రాయడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యంత్ర పరికరాలు, కిసాన్ డ్రోన్ల విషయంలో అవినీతి బహిర్గత మైందని తమ్మినేని ఆరోపించారు. మంత్రి నిర్వాహకంతో కూటమి ప్రభుత్వ పరువు బజారులో పడిందని, మంత్రి అవినీతిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు అవినీతిపై స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలతో దర్యాప్తు చేసి సిఎం చంద్ర బాబు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. సబ్సిడీతో అందించాల్సిన ఎరువులు కూటమి నాయకుల ఆధీనంలోని ప్రత్యేక గోడౌన్లలో ఉన్నాయని ఆరోపించారు.

కిడ్నీ ఆస్పత్రిని అభివృద్ధి చేస్తాం

పలాస: గత పాలకులు కిడ్నీ ఆస్పత్రిని నిర్మించారే తప్ప మౌలిక సదుపాయాలు కల్పించలేదని, కిడ్నీ ఆస్పత్రిని రాష్ట్రంలో ఉన్నతగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస కిడ్నీ ఆస్పత్రికి రూ.2 కోట్లు విలువ చేసే నూతనంగా వచ్చిన పరికరాలను గురువారం ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకులు ఆస్పత్రి నిర్మించి గాలికి వదిలేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్పత్రిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కోట్లు విలువ పరికరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. కిడ్నీ రోగులకు అదనంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచితంగా పది డయాలసిస్ యూనిట్లు వితరణగా అందజేశామని గుర్తు చేశారు. ఆస్పత్రిలో ఆపరేషన్లు చేసేందుకు అనుకూలంగా పరికరాలు సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజతో పాటు డాక్టర్లు సిబ్బంది మంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, మల్లా శ్రీనివాసరావు, ఆర్ఎం శ్రీహరి, బి.నాగరాజు, ఎం.నరేంద్ర, చిన్ని, జోగమల్లి పాల్గొన్నారు.

ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

పడిగాపులు కాస్తున్న వికలాంగులు

సదరం కోసం పడిగాపులు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- పలాస

అధికారుల నిర్లక్ష్యానికి వికలాంగులకు శాపంగా మారింది. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ పరిస్థితి దాపురించింది. ఆస్పత్రుల వద్ద పడి కాపులు కాస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. కూటమి ప్రభుత్వం వికలాంగుల పింఛను తగ్గించేందుకు పరిశీలన పేరట నోటీసులు జారీ చేశారు. మరలా బుర్రి బుర్రి అంటూ పాత, కొత్త సదరం ధ్రువీకరి పత్రాలను సచివాలయాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పింఛన్లు అందేలా చూస్తామని చెప్పారు. దీంతో వికలాంగులు నానా కష్టాలు పడి సచివాలయాలు, ఎంపిడిఒ, మున్సిపల్, ప్రభుత్వాస్పత్రుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ పింఛన్లు పునరుద్ధరించాలని మొరపెట్టుకుంటున్నారు. ఇటీవల పింఛన్లు రద్దయిన వికలాంగులు కొత్తగా సదరన్ చేయించు కునేందుకు వలాస ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రి వచ్చి గంటల కొద్దీ వేచి ఉంటున్నారు. ఆస్పత్రిలో సదరన్ చేసేం దుకు ఏ వైద్యులు లేకపోవడంతో ఉసూరుమంటూ వెను తిరిగిన సంఘటన గురువారం పలాస ఆస్పత్రి వద్ద చోటు చేసుకుంది. దీనిపై అధికారలు, వైద్యులు వద్ద ఆరా తీయగా సదరన్ స్లాట్లో 21న పిహెచ్‌సిలో సదరం పరీక్షలు నిర్వహిస్తు న్నామని చెప్పారు. ఏదేమైనా అధికారులు మధ్య సమన్వయ లోపం, వికలాంగులపై నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వికలాంగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కచ్చి తమైన సమాచారం అధికారులు తెలుసుకొని తమకు సదరన్ పరీక్షలకు పిలవాలని వికలాంగులు కోరుతున్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలు అధిగమించాలి

హౌసింగ్ ఇఇ సత్యాజీ

ప్రజాశక్తి- పలాస

గ్రామాల్లోని లబ్ధిదారులు గృహ నిర్మాణాల పూర్తికి కృషి చేయాలని టెక్కలి హౌసింగ్ ఇఇ సత్యాజీ హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. మండలంలోని హిమగిరి, దానగోర, సిరిపురం గ్రామాల్లో హౌసింగ్ గృహాలను గురువారం పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో పలాస డివిజన్ పరిధిలోని హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అయినా లబ్ధిదారులు గృహ నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు విషయాన్ని అవగాహన కల్పించి గృహ నిర్మాణం పనులు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టకపోతే ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను తిరిగి చెల్లించాలన్నారు. డ్వాక్రా సంఘాల నుంచి డబ్బులు ఇప్పించడం, అడ్వాన్సులు ఇస్తున్న ఎందుకు నిర్మాణాలు చేపట్టడం లేదని అడిగి తెలుసుకోవాలన్నారు. సమావేశంలో డిఇ నర్సింగరావు, ఎఇ మణికంఠ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

గృహాలను పరిశీలిస్తున్న సత్యాజీ

ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- కొత్తూరు

హిరమండలం మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మామిడి రామకృష్ణ, వైస్ చైర్మన్‌గా కోవిలాపు కృష్ణమాచార్య, పాలకమండలి సభ్యులు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు రైతులు పండించిన చింత, వేరుశనగ, వక్క, మిర్చి పంటలకు స్థానికంగానే మార్కెటింగ్ సౌలభ్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి తూలుకు తిరుపతిరావు, కొత్తూరు మండలం వైస్ ఎంపిపి లోతుగడ్డ తులసీ వరప్రసాదరావు, కొత్తూరు, హిరమండలం, ఎల్ఎన్‌పేట పిఎసిఎస్ చైర్మన్లు మాతల గాంధీ, గొల్ల సింహాచలం, కాగాన మన్మథరావు, టిడిపి నాయకులు శ్యామ్, ఎం.కృష్ణ పాల్గొన్నారు.

నరసన్నపేట: వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట వ్యవసాయ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లతో గురువారం కలిసి సాధారణ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యాలయం వద్ద రహదారులు, ప్రహరీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి, డైరెక్టర్లు, వ్యవసాయశాఖ ఎడి ఎల్.వి.మదు, ఎఎంసి కార్యదర్శి పాల్గొన్నారు.

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - లావేరు

మృతి చెందిన గోవిందరాజులు

మండలంలోని బుడుమూరు గ్రామ కూడలి సమీపంలోని జాతీయ రహదారిపై గురు వారం తెల్లవారు జామున లారీ ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది పోలీసుల వివరాల మేరకు విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన బొడ్డ గోవింద రాజులు (66) బుడుమూరులో తనకుమార్తె ఇంటికి చూడడానికి పదిరోజుల క్రితం వచ్చి ఇక్కడే ఉన్నాడు. గురువారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వెనుక నుంచి శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వెళ్తున్న లారీ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు స్టీల్ ప్లాంట్ విశ్రాంతి ఉద్యోగి. కుమార్తె, అల్లుడు బుడుమూరులో ఉండడంతో చూడానికి వచ్చి మృత్యువాత పడ్డారు. మృతదేహానికి లావేరు పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఎఎస్ఐ ప్రసాదరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి జోగారావు తెలిపారు.

మహిళ అదృశ్యం

రమ్య

లావేరు: మండలంలోని బెజ్జిపురానికి చెందిన వివాహిత ఇజ్జడా రమ్య ఈనెల 18 నుంచి కనిపించడం లేదని ఆమె భర్త ఇజ్జడా రాము ఫిర్యాదు చేసినట్లు హెచ్‌సి జోగారావు తెలిపారు. రాము ఫిర్యాదు మేంౕకు కేసునమోదు చెసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధుడు...

ఎచ్చెర్ల: మండల పరిధిలో నవభారత్ కాలనీలో నివాసం ఉంటున్న బూర్ల ప్రకాశరావు అనే వృద్ధుడు కనిపించడం లేదని ఆయన కుమారుడు వాసుదేవరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు ప్రకాశరావు భార్య నెల రోజుల క్రితం మృతి చెందడంతో ఆయన కొన్ని రోజులుగా మతిస్థి మితం కోల్పోయి ఉండేవాడని, ఈనెల 13 నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదని, తమ బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద సమాచారం లేదని కుమారుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు వివారాలు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుడిని ప్రవేశపెట్టిన పోలీసులు

గంజాయితో వ్యక్తి అరెస్టు

ఇచ్ఛాపురం: ఒడిశా నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టణ పోలీసులు అరెస్టు చేశారని సిఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద గంజాయితో అంజా కుమార్ 02.070 కేజీల గంజాయి తరలించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పోలీసులు అనుమానించి పరిశీలించగా గంజాయి పట్టుబడిందన్నారు. నింది తుడిని అరెస్టు చేసి ఆయన వద్ద నుంచి గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న రవికుమార్

టిబిపై అవగాహన

నరసన్నపేట: టిబి వ్యాధి రహిత భారతదేశం మనందరి సంకల్పం కావాలని ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్‌పై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిబి వ్యాధి మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల రోగికి సంక్రమిస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి మాట్లాడుతూ భారతదేశం నుంచి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్న కార్యక్రమం టిబి ముక్తభారత్ అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్లు రవికుమార్, అన్నాజీరావు, టివి వ్యాధి పర్యవేక్షకులు రాజు, వైద్య ఆరోగ్య సిబ్బంది కుమారి వందన, హరికృష్ణ, నగేష్ కళ్యాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

మెళియాపుట్టి: మండలంలోని పెద్దమడి బాలురు పాఠశాలలో ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండ, కరజాడ వైద్యాధికారి నాగలక్ష్మి ఆధ్వర్యాన విద్యార్థులకు గురువారం రక్త పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు లేవని నిర్ధారించారు. పరిసరాల్లో పరిశుభ్రం చేసి దోమల నివారణకు దోమల మందు స్ప్రేయింగ్, బ్లీచింగ్ చేశారు. వర్షాల కారణంగా దోమలు అధికంగా ఉంటాయని, విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు, కార్యదర్శి శివాజీ పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆమదాలవలస: మండలంలోని తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సత్యనారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 - 2026 ప్రథమ సంవత్సరం డిగ్రీ కోర్సుల ప్రవేశాల కోసం అర్హత కలిగిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యను అందించే నిపుణులైన అధ్యాపక బృందం పనిచేస్తుందని తెలిపారు. కళాశాలలో బిఎ (పొలిటికల్ సైన్స్), బిఎస్‌సి (మ్యాథమెటిక్స్), బిఎస్‌సి (కంప్యూటర్ సైన్స్), బిఎస్‌సి (జువాలజీ), బిఎస్‌సి (బోటనీ), బికాం (కంప్యూటర్స్ అప్లికేషన్) కోర్సుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశాలకు సంబంధించి పూర్తి సమాచారం, దరఖాస్తు విధానం కోసం కళాశాల పని వేళల్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

సంతబొమ్మాళి : మండలంలోని నౌపడ 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో విసిబి మార్పిడి, మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నౌపడ, హనుమంతునాయుడుపేట, మూలపేట, మేఘవరం, భావనపాడు, యామలపేట, మర్రిపాడు, ఆకాశలక్కవరం, ఎం.సున్నపల్లి, ఇజ్జువరం పంచాయతీ పరిధి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలు, ఆక్వా రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

పలాస : పలాస విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పలాస విద్యుత్ శాఖ ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 132/33 కెవి మరమ్మతులు చేస్తున్న సందర్భంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస మండం, మందస మండలం అంబుగాం, మకరజోల, హరిపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని పూండి 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పలాస విద్యుత్‌శాఖ ఇఇ యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటలో తెలిపారు. 33 కెవి లైన్‌లో ఉన్న చెట్లు కొమ్మల తొలగింపు, సబ్ స్టేషన్ మెంటెనెన్స్ కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పూండి, పాతటెక్కలి, దేవునల్తాడ, అమలపాడు, యూఆర్కేపురం, రెయ్యిపాడు, పెద్దమురహరిపురం పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

లావేరు: మండలంలోని అదపాక గ్రామంలో ఉన్న 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో శుక్రవారం ఆర్‌డిఎస్ఎస్ పథకంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్రేకర్ పనుల నిమిత్తం ఉపకేంద్రం పరిధిలోని పన్నెండు గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు ఎఇ అప్పన్న తెలిపారు. అదపాక, గుర్రాలపాళెం, పాతకుంకాం, కొత్తకుంకం, పైదాయావలస, బీమునిపాళెం, పెద్దకొత్తపల్లి, కొత్తూరుపేట, కొత్తకోట, చిన్నకొత్తకోట, బరిణికాం, పోతయ్యవలస తదితర గ్రామాల్లో విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రణస్థలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ఆదినారాయణ

రణస్థలం: రాష్ట్రంలో కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగితే రణస్థలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని సురాజ్య భారత్ ఫౌండేషన్ కన్వీనర్ దుక్క ఆదినారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకే తలమాణికమైన ఈ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధితో పట్టణీకరణను సంతరించుకోవటం వలన ఇక్కడ భూముల విలువలు అధిక మొత్తంలో పెరగటం, అలాగే అనేక మంది పేద రైతుల భూసమస్యలు అనేక ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకపోవటం వంటి అంశాలకు శాశ్వత పరిష్కారం దొరుకు తుందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలకు ఒక పూట ఆకలి తీర్చే ఏర్పాటు కంటే యువత తలరాతలు మార్చే అక్షర జ్ఞానం అందించే ఏర్పాటు అధిక ప్రాధాన్యత కలిగి ఉంది. విద్యార్థులు ఐదు, పదుల కిలోమీటర్లు దూరం వెళ్లి పొందగలుగుతున్న డిగ్రీ విద్యను ఈ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకురావలసిన అత్యవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో మండలానికి మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంకా ప్రారంభించక పోవటం విద్యార్థులకు ఒక శాపంలా మారిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి త్వరతగతిన జరుగుతున్న రణస్థలం మండలానికి తప్పనిసరిగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ మరియు నైపుణ్య అభివృద్ధి సంస్థ మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ డిమాండ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిరాధార ఆరోపణలు సరికావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

రామ్మోహనరావు

ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై వైసిపి నాయకుల ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు అన్నారు. గురువారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొద్ది రోజులుగా జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన కెజిబివి ప్రిన్సిపాల్ సౌమ్య విషయంలో వైసిపి నాయకులు ఆమెను పక్కదారి పట్టించి వారి స్వార్థ రాజకీయాలకు బలిపశువును చేశారన్నారు.

విద్యార్థినికి షీల్డ్ అందజేస్తున్న అధ్యాపకులు

బదిలీ అధ్యాపకులకు సన్మానం

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ బండారు రవికుమార్, నడిమింటి మహేశ్వరరావు, నగర్‌కటకం అప్పనలు అనే అధ్యాపకులు ఇటీవల బదిలీ అయ్యారు. వీరికి ప్రిన్సిపాల్ గణపతి, ధనుంజయరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎద్దు గోపాలదాస్‌నాయుడులు గురువారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. అనంతరం కళాశాలలో టాపర్‌గా నిలిచిన పేద విద్యార్థిని ఎల్.స్రవంతికి ఎద్దు సుందరి నారాయణ ఛారిటబుల్ ట్రస్టు తరుపున నెలకు రూ.వెయ్యి చొప్పున ఆమె చదువుకు అవసరమైన నగదును అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కోడూరు గోవిందరావు, భోగి లక్ష్మీనారాయణ, ఆదాడ రాజులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

వికలాంగుల పింఛన్ల తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలో 186 వికలాంగ్ పింఛన్లు తొలగించడం అన్యాయమని వైసిపి మండల కన్వీనర్ గండివలస అనంతరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింటాడ సూర్యనారాయణలు అన్నారు. కొత్తూరులో గురువారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతుందని, ఇప్పటి వరకు కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని అన్నారు. ఇప్పుడు ఉన్న పింఛన్లను తొలగించడం బాధాకరమన్నారు. బాధితుల తరుపున పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కురిగాం సర్పంచ్ అశోక్, వైసిపి నాయకులు జగన్, రాజులనాయుడు, పారాపురం ఎంపిటిసి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొదట ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజర్ కె.సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, కొండచరియలు విరిగిపడినపుడు, విస్తృతంగా వర్షాలు కురిసి వరదల సమయంలో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలో, ప్రజలు నీటిలో చిక్కుకున్నపుడు ఎలా రక్షించాలి, రోడ్లు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స ఎలా చేయాలో ప్రయోగాత్మకంగా వివరించారు. అదే విధంగా సిపిఆర్ ఎలా చేయాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాలాజీ, పరిపాలనా అధికారి ముని రామకృష్ణ, డీన్.డా.శివరామకృష్ణ, క్యాంపస్ 2 ఇన్‌ఛార్జి వి.సాగర్, ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుంధరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.బెందాళం శ్రీధర్, యోగా అధ్యాపకులు టి.ధనుంజయరావు, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎంఇఒలు

విద్యార్థుల్లో సృజనాత్మకత అవసరం

ప్రజాశక్తి- కవిటి

విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందే విధంగా బోధన కొనసాగించాలని ఎంఇఒలు ధనంజయ మజ్జి, సనపల రామకృష్ణ సూచించారు. ఈ మేరకు గురువారం కవిటి ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసిన అధికారులు విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. ప్రాథమిక స్థాయిలో వారికి బోధిస్తున్న అంశాలు పరిశీలించారు. అదేవిధంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ కిట్లు అందరికీ అందాయో లేదో? తెలుసుకొని తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాల రోగాలు నివారించాలంటే పరిశుభ్రత పాటించి, వేడి నీరు తాగాలని ఎంపిటిసి సూరాడ రాజారావు సూచించారు. మండలంలోని మరువాడ పంచాయతీ చొక్కరవానిపేటలో గురువారం శ్రీకాకుళం కిమ్స్ ఫౌండేషన్, జెమ్స్ ఆస్పత్రి సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో 128 మంది పాల్గొన్నారు. 69 మందికి డాక్టర్లు గిరీష్, అనసూయ, ఫార్మాసిస్టు విజయలక్ష్మి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 9 మందిని శ్రీకాకుళం ఆస్పత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సూరాడ ధనరాజు, సూరాడ రాయుడు, గణపతిస్వామి, రమేష్‌బాబు, సూరాడ ప్రసాదరావు పాల్గొన్నారు.

28న మెగా టాలెంట్ టెస్టు

ప్రజాశక్తి - కవిటి

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని డొంకపుట్టగలో ఆగస్టు 28న మెగా టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్టు శ్రీరామ యువజన సంఘం సభ్యులు తెలిపారు. శ్రీరామ యువజన సంఘం ఆధ్వర్యాన నిర్వహించే ఈ మెగా టాలెంట్ టెస్టులో పాల్గొనేందుకు 6 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులని, దీనికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదని యువజన సంఘ సభ్యులు తెలిపారు. పాల్గొనదలిచిన విద్యార్థులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అంతేకాకుండా పెన్ను, ప్లాంక్ అభ్యర్థులే తీసుకురావాలని కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు నిర్ణయించిన కీ తుది కీ గా పరిగణిస్తామని, అభ్యర్థి చేసిన ప్రతి తప్పుకూ నెగిటివ్ (1/4) మార్కులు కోల్పోతారని సభ్యులు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.2,222, ద్వితీయ బహుమతి రూ.1,111, తృతీయ బహుమతి రూ.777తో పాటు మెమోంటోలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. పోటీలో పాల్గొనే జట్లు 9542953243, 9177085544 నంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

నవోదయ ప్రవేశాలు

ప్రజాశక్తి- రణస్థలం

పోటీ ప్రపంచంలో పిల్లలను మంచి పాఠశాలలో చదివించాలనే తపన ప్రతి తల్లిదండ్రుల్లో ఉంటుంది. దీనికితోడు ఆ పాఠశాలలో కేవలం విద్యనే కాకుండా ఓవరాల్ డెవలప్ మెంట్ అందించేలా ఉంటే బాగుంటుందనుకుంటారు. నేటి కాలంలో వినూత్నమైన విద్య, బోధనతో పాటు ఆటలు, పాటలు, కళలు, సాహిత్యం ఇలా అన్నింటిని మేళవించి బోధించే పాఠశాలలు తక్కువగా ఉన్నాయి. అందులోనూ ప్రభుత్వ పరిధిలో ఇంకా తక్కువ. ఈ నేపథ్యంలో ఉచిత విద్యతో పాటు కార్పొరేట్ స్కూల్స్‌కి దీటుగా, విద్యార్థుల పరిపూర్ణ వికాసానికి కృషి చేస్తున్న విద్యాలయాలే నవోదయ విద్యాలయాలు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న నవోదయ పాఠశాలల్లో ఆరోతరగతి ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...

నవోదయ విద్యాలయ సమితి : నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా 1986లో వీటిని కేంద్రం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పూర్తి అటానమస్ విద్యాలయాలు ఇవి. ప్రస్తుతం జాతీయ స్థాయిలో 654 జెఎన్‌విలు ఉన్నాయి. రాష్ట్రంలో 15 జెఎన్‌విలు ఉన్నాయి. ప్రతి జెఎన్‌విలో ఆరో తరగతికి 80 సీట్ల

చొప్పున అందుబాటులో ఉంటాయి.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, బాలికలకు 33 శాతం సీట్లను కేటాయిస్తారు.

జవహర్ నవోదయ విద్యాలయాలు (జెఎన్‌వి) పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలోనే ఉంటాయి. ఈ పాఠశాలలో ఉచిత విద్య, వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు. సిబిఎస్ఇ సిలబస్‌లో బోధన ఉంటుంది. నవోదయ పాఠశాలల్లో ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ఎస్ఎస్‌ఇ పాటు జెఇఇ మెయిన్, అడ్వాన్స్డ్, నీట్ తదితర జాతీయస్థాయి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తారు.

ఉచిత విద్య : జెఎన్‌విలో ఉచిత విద్యను అందిస్తారు. యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇస్తారు. విద్యా వికాస్ నిధి పేరిట ఏర్పాటు చేసిన నిధికి మాత్రం నెలకు రూ.600 చెల్లించాలి. ఎస్‌సి, ఎస్‌టి, బాలికలు, బిపిఎల్ వర్గాల పిల్లలకు ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది.

ఎంపిక విధానం : ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే జెఎన్‌వి సెలక్షన్ టెస్ట్ (జెఎన్‌విఎస్‌టి) మూడు విభాగాల్లో నిర్వహిస్తారు. ఈ పరీక్ష ఆఫ్‌లైన్ పరీక్ష. పెన్ అండ్ పేపర్ విధానంలో ఉంటుంది.

మొత్తం 80 ప్రశ్నలు. 100 మార్కులు. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు. పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ 3 ప్రశ్నలు ఇస్తారు. పరీక్షలో మెంటల్ ఎబిలిటీ టెస్ట్, అర్థమెటిక్ టెస్ట్, లాంగ్వేజ్ టెస్ట్. ఈ టెస్ట్‌ల్లో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న జిల్లా, అక్కడ ఉన్న సీట్ల సంఖ్య, రిజర్వేషన్లు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

అర్హతలు : 2025–26 విద్యాసంవత్సరంలో ఐదోతరగతి చదువుతుండాలి. గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు కేటాయించిన 75 శాతం సీట్లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో మూడు, నాలుగు, ఐదో తరగతి చదివి ఉండాలి. అభ్యర్థులు 2014, మే 1 నుంచి 2016, జూలై 31 మధ్య జన్మించి ఉండాలి. ఏ జిల్లా జెఎస్‌వికి దరఖాస్తు చేయాలనుకుంటే ఆ జిల్లా స్థానిక అభ్యర్థులై ఉండాలి.

ముఖ్యతేదీలు : దరఖాస్తు: ఆన్‌లైన్‌లో చివరితేదీ: ఆగస్టు 27

ప్రవేశ పరీక్ష తేదీ: 2025, డిసెంబర్ 13 (ఉదయం 11.30 నుంచి 1.30 మధ్య)

ఫలితాల వెల్లడి: 2026 మార్చి చివరి వారంలో

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత

ప్రజాశక్తి- కంచిలి

మండలంలోని తలతంపరకు చెందిన జోడి బిసాయి లివర్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. చికిత్సకు రూ.లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో దాతల సహాయాన్ని అర్థిస్తున్నాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న కవిటి మండలానికి చెందిన మాణిక్యేశ్వరి హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు స్పందించి గురువారం రూ.పది వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోడి బిసాయి చికిత్సకు దాతలు సహకరించి ఆదుకోవాలని కోరారు.

నేడు జానపద దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని కంబాలరాయుడుపేటలో శుక్రవారం ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వేదిక అధ్యక్షులు లండ రుద్రమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్దానం సాహితీ సాంస్కృతి వేదిక 7వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజా కళా మండలి ఆధ్వర్యాన సాంస్కృతిక కార్యక్రమాలు, ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గెలుపొందిన వారికి నగదు బహుమతి, జ్ఞాపికలు అందిస్తామన్నారు. కలాభిమానులు, కవులు, రచయితలు ఉద్దానం ప్రజానీకం తరలిరావాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంపిపి దాసు

కొర్లాం పిహెచ్‌సి సందర్శన

సోంపేట : మండలంలోని కొర్లాం పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిపి డాక్టర్ దాసు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు సౌజన్య, భాస్కర మహంతి, సర్పంచ్ రాంబుడ్డి గణపతి, మర్ల శంకర్, హేమంత్, ఎర్రన్న, చంద్రకళ, మనిమాల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న విజయకుమారి

మెనూ తప్పనిసరి

నరసన్నపేట: పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని డిప్యూటీ డిఇఒ విజయకుమారి ఆదేశించారు. మండలంలోని బొరిగివలస జిల్లా పరిషత్ హైస్కూల్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, బోధనా పద్ధతులు తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ శాంతారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని నౌగాం నుంచి మెళియాపుట్టి మండలం హిరాపురం వరకు వెళ్లే ఈ రహదారి గోతులమయంగా మారింది. దీంతో వాహన చోదకులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ఈ రహదారి పలుచోట్ల గోతులు ఏర్పడడంతో వాహన జతకులు తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈ రహదారి పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యాన 1997లో బిటి రోడ్డు నిర్మించారు. అయితే ఈ రహదారి నిర్మాణం చేపట్టి 28 ఏళ్ల అవుతుంది. ప్రస్తుతం కనీసం మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో గోతులమయమైంది. అధికారులు చొరవ చూపి రోడ్డును నిర్మించాలని కోరుతున్నారు.

గోతులమయమైన నౌగాం-హిరాపురం రహదారి

పంటల బీమా వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

రైతులు పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు కణితి సురేష్ చౌదరి అన్నారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పంటల బీమా కోసం ఎకరాకి రూ.160 చెల్లించి 1బి, ఆధారు కార్డు, ఫోన్ నంబర్లను ఈ నెల 28 లోపు సహకార సంఘ కార్యాలయానికి అందజేయాలని కోరారు. పంటల బీమా చేయడం వల్ల రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది 2500 మంది రైతులకు రూ.26 కోట్లు పంట రుణాలతో పాటు మార్టగేజ్, జాయింట్ లయబిలిటీ రుణాలు, దీర్ఘకాలిక రుణాలు అందించామని తెలిపారు.

మాట్లాడుతున్న సురేష్ చౌదరి

ఇంకా సుమారు 600 మంది రైతులు తమ పంట రుణాలను నవీకరించుకోలేదని తెలిపారు. ఈ నెలాఖరు నాటికి రైతులందరూ రుణాలు రీ షెడ్యూల్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాపాక శాంతమూర్తి, కొత్తూరు అప్పారావు, సిఇఒ జగదీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బేస్‌లైన్ లెర్నింగ్ పరీక్ష

విద్యార్థులకు నిర్వహిస్తున్న బేస్‌లైన్ లెర్నింగ్ పరీక్ష

పొందూరు: మండలంలోని వావిలపల్లిపేట వద్ద గల ఎపి మోడల్‌స్కూల్‌లో బెజ్జిపురం యూత్‌క్లబ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు సహకారంతో గురువారం విద్యార్థులకు బేస్‌లైన్ లెర్నింగ్, రీడింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు బేస్‌లైన్ లెర్నింగ్ లెవెల్ అసెస్మెంట్‌ను, 6 నుంచి 9వ తరగతి వరకు గల విద్యార్థులకు బేస్‌లైన్ రీడింగ్ లెవెల్ అసెస్మెంట్ పరీక్షను నిర్వహించారు. అలాగే విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ప్లానర్ అండ్ చార్ట్ అందించారు. పాఠశాలలో బాలల హక్కుల సంఘంను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్, యూత్‌క్లబ్ ఆర్గనైజర్ కె.శ్రావణి, పి.అప్పలనాయుడు, ఎ.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

సోంపేట : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ అధ్యక్షతన గురువారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నిమ్మన దాసు మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి నిల్వలు వల్ల అంటు వ్యాధులు వ్యాపించేందుకు కారణమవుతుందని అన్నారు. ప్రతి పంచాయతీలోనూ డ్రైనేజీల్లో ఉండే చెత్త, మట్టి తొలగించాలని సూచించారు. అలానే పాడైన డ్రైన్ల మరమ్మతులు చేసి, వర్షపు నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా ఉండేటట్లు చేయాలన్నారు. నీరు ఉండే ప్రదేశాల్లో దోమలు, కీటకాలు ఎక్కువగా ఉంటే ప్రజలు అనారోగ్యంగా బాధపడతారన్నారు. మన పరిసర ప్రాంతం శుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎ.వెంకటరావు, డాక్టర్ సౌజన్య, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ విష్ణు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

సోంపేట : మాట్లాడుతున్న ఎంపిపి దాసు

పలాస : పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్రా, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జె.వెంకటలక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.మధు, వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతిరావు, ఐక్యూఎసి కో–ఆర్డినేటర్ పి.వెంకటరమణ, సైన్స్ విభాగాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ పట్నాయక్, లైబ్రేరియన్ బి.నరసింహులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైతే రూ.12 వేలు

ప్రజాశక్తి- రణస్థలం

దేశవ్యాప్తంగా ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులకు 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ (ఎన్ఎంఎంఎస్–ఎస్) అందిస్తోంది. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకోవాలి. పరీక్ష ఫీజు రూ.100, ఎస్‌సి, ఎస్‌టి, పిహెచ్‌సి విద్యార్థులకు రూ.50 (ఎస్‌బిఐ చలానా ద్వారా చెల్లించాలి). దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మెంటల్ ఎబిలిటీ టెస్ట్, స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహించి ఎంపిక చేస్తారు. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైతే నెలకు రూ.వెయ్యి చొప్పున తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగేళ్ల పాటు అందిస్తారు. మొత్తం లక్షమందికి ఈ స్కాలర్‌షిప్ ఇస్తారు. ఏడో తరగతిలో 55 శాతం మార్కులు ఉండాలి. ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతూ ఉండాలి. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న వారు అనర్హులు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.3.50 లక్షలకు మించరాదు.

తొలగించిన కార్మికులకు న్యాయం చేయాలి

ఇచ్ఛాపురం: ఉద్దాన వాటర్ ప్రాజెక్టు బాధిత కార్మికులు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజును కలిశారు. ఈ మేరకు జనసేన కార్యాలయంలో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. 27 ఏళ్ల నుంచి ఉద్దానం వాటర్ ప్రాజెక్టులో పనిచేశామని తెలిపారు. కరోనా, తుపాన్ల సమయంలో బాధ్యతగా పనిచేశామని అన్నారు. అరకొర జీతాలతో దీనినే నమ్ముకుని జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామీణ నీటి సరఫరా విలీనం చేశారని అన్నారు. ఈ సందర్భంగా 28 మంది కార్మికులను తొలగించారని వివరించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. రాజు స్పందిస్తూ... ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాస్తానని హామీనిచ్చారు.

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

శ్రమదానం చేస్తున్న యువకులు

యువత శ్రమదానం

కవిటి: 'మన గ్రామమే మన బాధ్యత' అనే నినాదంతో గొండ్యాలపుట్టుగ గ్రామ యువత గురువారం శ్రమదానం చేపట్టి ఆదర్శంగా నిలిచింది. రోడ్లకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు, చెత్తను తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చారు. గణేష్ యువజన సంఘం సభ్యులు ముందుండగా పలువురు యువకులు ఉత్సాహంగా శ్రమదానం చేశారు.

గంజాయి సాగుపై పోలీసుల తనిఖీ

పొందూరు: మేజర్ పంచాయితీ పొందూరు పరిసరాలలో గంజాయి సాగుపై గురువారం ఎస్ఐ వి.సత్యనారాయణఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణం సరిహద్దులో గల పంట పొలాలు, అనుమానిత ప్రాంతాల్లో డాగ్‌స్క్వాడ్ తో అన్వేషణ చేశారు. గంజాయి సాగు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈయనతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్న ఎస్ఐ

మాట్లాడుతున్న జడ్జి నిర్మల

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

చట్టాలపై అవగాహన పెంచుకోవాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గిరిజన గ్రామంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల కోసం రూపొందించిన చట్టాలపై వివరించారు. వారికి న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తోందని చెప్పారు. న్యాయ సహాయం అవసరమైన వారు టెక్కలి మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. ప్రతి పనికీ జవాబుదారీతనం ఉండాలన్నారు. పౌర హక్కుల చట్టాన్ని ప్రతిఒక్కరూ అమలు చేయాలని సూచించారు. ఈ సదస్సులో ఎస్ఐ పి.రమేష్‌బాబు, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్‌కుమార్, న్యాయవాదులు వి.వివేకానంద, కె.బాబూరావు పాల్గొన్నారు.

వెంకటరెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

సేవలే గుర్తింపునిస్తాయి

ప్రజాశక్తి- నందిగాం

ప్రతి ఉద్యోగికి సేవలే గుర్తింపునిస్తాయని ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా వాకాడ వెంకటరెడ్డి పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. ఈ మేరకు గురువారం వెంకటరెడ్డి దంపతులకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, నందిగాం ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఇ.రాజారావు, మండల పరిషత్ కార్యనిర్వహణ అధికారి వీరభద్ర, కార్యదర్శులు సంతోష్‌కుమార్, రమణబాబు, కుమారి, జ్యోతి, కె.భాస్కరరావు, స్వరూప్, కృష్ణారావు పాల్గొన్నారు.

క్రీడాకారులతో అసోసియేషన్ ప్రతినిధులు

క్రీడా మైదానం అభివృద్ధికి ప్రణాళికలు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని సురంగి రాజా మైదానం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ టాలెంట్ సెర్చ్ కమిటీ హెడ్ రవిచలం, జాయింట్ సెక్రెటరీ నగిరి బెనర్జీ అన్నారు. ఈ మేరకు క్రీడా మైదానాన్ని గురువారం పరిశీలించారు. క్రికెట్ క్రీడాకారులను ఉద్దేశించి అభివృద్ధికి కావాల్సిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఐసిసి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు దాసరి రాజు, ఐసిసి సబ్ సెంటర్ నంబరు అలీమ్‌ఖాన్, బత్తుల వెంకటరమణ, చాట్ల లోహిదాస్, సాలిన గణేష్, మేఘనాథ్ ఇచ్ఛాపురం క్రికెట్ క్లబ్ కోచ్ గోపి పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తు బలరాంకృష్ణ

షీల్డ్ తప్పనిసరి

నరసన్నపేట: తూనికలు, కొలతలు యంత్రాలకు ప్రభుత్వం నిబంధనలు మేరకు షీల్డ్ తప్పనిసరిగా వేయించాలని ఇన్‌స్పెక్టర్ బలరాంకృష్ణ అన్నారు. స్థానిక ఓ కళ్యాణ మండపంలో గురువారం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి వ్యాపారస్తుడూ యంత్రాలకు షీల్డ్ తప్పనిసరిగా వేయించాలన్నారు. లేని ఎడలా తనిఖీల్లో బయటపడితే అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎపిఎం ప్రసాదరావు

బ్యాంకు సేవలపై అవగాహన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో లొద్దపుట్టి పంచాయతీలోని కాలనీలో గ్రామ సంఘం సభ్యులకు బ్యాంకు సేవలపై ఎపిఎం ప్రసాదరావు గురువారం అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతాలో ఉన్న పొదుపు నిల్వలపై తక్కువ వడ్డీ బ్యాంకు ఇస్తుందని, ఉన్న పొదుపులో 50 శాతం సొమ్మును ఫిక్స్ డిపాజిట్లు చేసుకోవాలని అన్నారు. అలాగే పెరటి తోటల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి మహిళా ఇంటి వద్ద పెరటి తోటలు పెంచి ఆ కూరగాయలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ప్లాస్టిక్ నిషేధం కోసం వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, వాటి వల్ల ప్రయోజనం, స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు రుణాల గురించి వివరించారు. సమావేశంలో 35 మంది సంఘ సభ్యులు, లీడర్లు పాల్గొన్నారు.

బాబు హామీలన్నీ మోసం

కొత్తూరు : సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ మోసం గ్యారంటీ అని వైసిపి మండల అధ్యక్షులు గండివలస అనందరావు ఆరోపించారు. మండలంలోని మాకవరం పంచాయతీ కురిగాంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం వ్యత్యాసాలతో కూడిన పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ సీపన అశోక్, ఎంపిటిసి వానుము లక్ష్మీనారాయన, వైసిపి నాయకులు గార రాజుల నాయుడు, పి.జగన్ పట్నాయక్‌లు పాల్గొన్నారు.